# -శాంతారామ్ సూరపు కథ

ఒక జీన్, ఒక మిడ్డీ, ఒక కుర్తా, ఒక బురఖా, ఒక పరికిణీ-

కాలేజీ అయ్యాక ప్రక్కనే వున్న పరికిణీ ఇంట్లో చేరి రోడ్డున పోయే కుర్రాళ్ళకు పేర్లు పెడుతూ నాటీ కబుర్లేసుకుంటున్నాయి.

ఆ దారిలో వాళ్ళ పేర్లకు బలికాని కుర్రాడు బహుశ ఒక్కడూ లేకపోవచ్చు.

నలుగురినీ వెంటేసుకు తిరిగేవాడు ముఠామేస్త్రి, ఆడపిల్లను అల్లరిచేసేవాడు అల్లరిప్రియుడు, అదే పనిగా అమ్మాయిల కోసం తిరిగేవాడు ఆషిక్ ఆవారా.

గేటు చప్పుడుకు రోడ్డుపై నుండి దృష్టి చప్పుడు చేసిన వ్యక్తి కేసి త్రిప్పారు.

ఒడ్డూ పొడుగు, గడ్డం మీసం, ముక్కుమొహం, ఒళ్ళుకళ్ళు అన్నీ బావున్న ఇరవై మూడేళ్ళ యువకుడు గేటు మూసి తమకేసి రావటం చూసి-

'ఎవరే ఆ జంటిల్‌మేన్...' అడిగింది మిడ్డీ.

'ప్రక్క పోర్షన్‌లో అద్దెకుంటాడు...'జవాబిచ్చింది పరికిణీ.

'ఎప్పుడూ చూళ్ళేదు..' సాలోచనగా అంది కుర్తా.

'ఈమధ్యే వచ్చాడు'...పరికిణీ.

'ఏం చేస్తున్నాడు..?' మిడ్డీ.

'ట్యూషన్స్ చెపుతుంటాడు..' పరికిణీ.

'ఏం చదువుకున్నాడు..?' కుర్తా.

'ఏమో...!'పరికిణీ.

'క్యాయార్ లైన్ మార్నేకా కోషిషీ కర్తేహ నహీ..'కన్నుగీటి నవ్వింది బురఖా.

'ఛ..నాకంత కర్మ పట్టలేదు..'పరికిణీ.

'కర్మ...అరే వాట్ యార్....హి ఈజ్ స్మెల్లింగ్ సో వార్మ్...'స్ట్రేంజ్‌గా చూసింది జీన్.

'అందుకని ఛార్మ్‌లేని నిరుద్యోగినా సైటుకొట్టేది...'పరికిణీ.

'అరే..క్యా బాత్ కర్తే హే యార్ పాగల్ జైసే...' బురఖా.

' సీ వియ్ ఆర్ నాట్ సజెస్టింగ్ యు టు లవ్ హిం. వియ్ ఆర్ జస్ట్ సపోర్టింగ్ యు టు గెట్ లవ్ ఫ్రం హిం..'జీన్.

'అవునే...మనం నిజమైన ప్రేమను చవిచూడాలంటే అది నిరుద్యోగుల చెంతనే లభ్యం..'మిడ్డీ.

మిడ్డీ క్లాసు పీకబోతోందని అర్థమై ప్రక్కనున్న వారపత్రిక అందుకుంది కుర్తా.

'ఉద్యోగస్థుడైతే వాడి కోసం మనం ఎదురుచూడాలి. వాడి అవకాశాన్ని బట్టి అవసరంగా సమయాన్ని కేటాయించాలి. అదే నిరుద్యోగి అయితే ప్రతి క్షణం మనకోసం ఎదురుచూసి మన ప్రతి కదలికను పరిశీలించి మనపై మనక్కూడా లేని యిష్టాన్ని ప్రత్యేకతను పెంచుకొని మనమో అపురూపమైన వస్తువన్న భ్రాంతిలోనికి తీసుకెళతాడు. కాబట్టి ప్రేమించడం కంటే ప్రేమించబడటంలోనే థ్రిల్ వుంది.' మిడ్డీ.

'ఏదైనా ముందు మనం ప్రేమించటం అంటూ ఉండాలి కదా...'పరికిణీ.

'అక్కర్లేదు..కొద్దిగా అతడంటే ఇంటరెస్ట్ ఉన్నట్టు నటిస్తే చాలు..ఎవరూ అంతగా పట్టించుకోని అతడికో ప్రత్యేకత యిచ్చి చూడు. మిగత కథ అంతా అతడే నడిపిస్తాడు. ఆ తరువాత మనం జస్ట్ ప్రేక్షకురాలిలా ఎంజాయ్ చేస్తూ పోవటమే..'మిడ్డీ.

'కానీ..' పరికిణీ.

'చూడు..నువ్వు వదులుకుంటానంటే మాలో ఎవరమైనా ట్రై చేసుకుంటాం..'మిడ్డీ.

'ఆగండి..నన్ను కొంచెం ఆలోచించుకోనీ..'పరికిణీ.

'ఆలోచించుకోటానికింకేం లేదు..అదేదో సినిమాలో డైలాగొకటుంది. ఎప్పుడూ బిజినెస్సేనా మడిసన్నాక కాస్త కలాపోసనుండాల..అలాగ ఎప్పుడూ చదువేనా..వయసొచ్చాక కాస్తంత మనసిచ్చిపుచ్చుకోవాల..'మిడ్డీ.

'ఇచ్చి పుచ్చుకోవాల్సింది మనసొక్కటేనా..ఆపై ఇంకేమన్నా..'పుస్తకంలోంచి తలెత్తి కామెంట్ చేసింది కుర్తా.

'ఇంత చేసి ఆ ఇంకేదైనా లేనప్పుడు ఆ బరువంతా ఎందుకు..?' గుండెను ఒత్తి పలికింది మిడ్డీ.

'అరే..ఇత్‌నా సోచ్‌తా క్యోం..అవ్ హమారే సాత్..తుమ్ దోనోంకా ములాకాత్ కరేగా..' పరికిణీని ఎత్తింది బురఖా.

**అతడు ఆమె కోసం మళ్ళీ ఎదురుచూస్తూ కూర్చున్నాడు. అప్పటికే పూర్తిగా తన గ్రిప్‌లో వున్నాడని అర్థమయిన ఆమె అతడిని మరింత తనవేపు త్రిప్పుకుందుకు పథకాల్ని అక్కదగ్గర అన్వేషించసాగింది.**

'కమాన్ లెట్స్‌గో..'కుర్తా మిడ్డీని లేపింది జీన్.

ఫ్యాషన్లన్నీ ప్రక్క పోర్షన్ వైపు పెరేడ్ చేసాయి.

సూరజ్ యమ్మెస్సీ నేమ్ ప్లేట్ గుమ్మానికి తగిలించి వుంది. తలుపు తెరచే వుండటంతో లోపలికి నడిచాయి అందాలు.

మబ్బులేని వానలా వాళ్ళలా చనువుగా లోపలికి చొరబడటం చూసి అర్థంకాక అర్థం కోసం అందరిలోనికి సాంప్రదాయసిద్ధంగా ఉన్న పరికిణీ కేసి చూసాడు సూరజ్.

అతడలా చూడటాన్ని ఇంకోవిధంగా అర్థం చేసుకున్న పరికిణి అతడికి తను తెలుసన్న భావంతో 'వీళ్ళంతా నా ఫ్రెండ్స్..'చెప్పింది.

'మాయా..' షేకెండిచ్చింది జీన్..

'ధన్య..' మిడ్డీ

'వీణ..'కుర్తా

'లతీఫా..'బురఖా

'తన్మయి..'చివరగా పరిచయం చేసుకుంది పరికిణీ.

పరిచయాలయ్యాక ఏమిటన్నట్టు చూసాడు సూరజ్.

'ట్యూషన్' చెప్పింది జీన్.

'ఏ సబ్జెక్ట్..' అడిగాడు సూరజ్.

'ఆర్గాన్..' అతడి మొహంలోనికి చూసి 'ఆర్గానిక్ కెమిస్ట్రీ'..గుంభనంగా నవ్వింది మిడ్డీ.

అతడు ఆమెతడబడిందనుకోవటం మించి ఆలోచించలేదు. ట్యూషన్ కోసమని వస్తామన్న వాళ్ళని కాదనలేదు.

పథకం ప్రకారం వారానికొక్కరు చొప్పున నెలతిరిగే సరికి మిగిలిన నలుగురు ట్యూషన్‌కి ఎగనామం పెట్టి చివరికి తన్మయిని అతడికి వదిలేసారు.

స్నేహితురాళ్ళతో చెప్పలేదు కాని చదువు నెపంతో తన్మయి అక్క వాళ్ళింటికి ఎందుకొచ్చి వుంటున్నది ఆ అమ్మాయికి బాగా తెలుసు. మంచి వరుడిని వెతుక్కోవటం కోసం. సూరజ్ విషయంలో స్నేహితురాళ్ళు ఆమెను ప్రోత్సహించాక మంచి అవకాశం అయితే వదులుకున్నట్టు అవుతుందని వాళ్ళనెవ్వరినీ ప్రొసీడ్ కానీకుండా ఆపి ముందుగా అతడి విషయమై అక్కతో ప్రస్తావించింది. చదువు ఓ.కే..కావటంతో తెలివిగా మసలుకొని అతడి భవిష్యత్తు ఆలోచనేమిటో తెలుసుకోమని సలహా యిచ్చింది ఆమె అక్క.

ఆ ప్రయత్నంలో ఒక సాయంత్రం పుస్తకాలు పట్టుకొని సూరజ్ పోర్షన్ వైపు నడిచింది తన్మయి. ట్యూషన్ గదిలో అతడు కనిపించకపోవటంతో చనువుగా లోపలికి నడిచింది.

# అనుభవం

మధ్య గది దాటి కిచెన్‌లోనికి తొంగి చూస్తే అలికిడికి తల(తిప్పి చూసిన అతడు ఆమెను చూసి చేస్తున్న పనికి సిగ్గుపడ్డాడు.

'ఏంటిసార్..చెయ్యి కాల్చుకుంటున్నారా..?' ఆమె చిరునవ్వింది.

'కూర్చోండి..వచ్చేస్తాను..'చెప్పాడు.

ముందుగదిలోనికి వెళ్ళబోయి మధ్య గదిలోనే ఆగిపోయింది తన్మయి. ఉన్నంతలో అదంగా వుంది ఆ గది. వర్కింగ్ టేబుల్‌పై పుస్తకాలు (వ్రాత కాగితాలు కనిపించి అటువెళ్ళి చూసింది. అదంతా ఆ అమ్మాయికేం అర్థం కాలేదు. కాని అతడు ఫర్దర్ దేనికో (ప్రిపేర్ అవుతున్నట్టు ఆ వాతావరణం చెప్పింది. అతడంత కొట్టిపారెయ్యవలసిన కేసు కాదనుకుంటూ అతడి చేతి (వ్రాతను చూస్తూ చాలాసేపు వుండిపోయింది. తరువాతే ఆ (ప్రక్కనే వున్న టేప్ రికార్డర్‌ని ఆన్ చేసి చూసింది. అప్పటి ఆమె మనసుకు అర్థం పడుతున్నట్టుగా 'చిన్ని చిన్ని ఆశ' రోజాలో పాట వినిపించింది. వెంటనే ఆపెయ్యబోయి అతడి పలకరింపుతో వెనక్కి తిరిగింది.

'టైం కాలేదుగా..అప్పుడే వచ్చారేంటి..?' అడిగాడు సూరజ్.

'అది..మీకు బొమ్మలు గియ్యటం వచ్చా..' అడిగింది తన్మయి.

ఆమె చేతిలోని పుస్తకాని చూసి 'ఏవీ బయాలజీ ఫిగర్సేనా..వాటికి భయపడే నేను ఇంటర్‌లో మాథ్‌మాటిక్స్ తీసుకున్నది..'నవ్వాడు సూరజ్.

ఆ అమ్మాయి డిసప్పాయింటింగా చూసింది.

అది చూసి తిరిగి అతడన్నాడు..'ఇంతకు ముందు ఇంటర్లోనూ ఆ పైన మీరే వేసుకొని వుంటారుగా..'

ఆ అమ్మాయి దెబ్బతిన్నట్టుగా చూసింది.

నా ఉద్దేశ్యం ఎలాగూ (ప్రవేశం వుంది కాబట్టి మీరే (ప్రయత్నం చేస్తే అభ్యాసం పెరిగి రేపు ఎగ్జామ్స్‌లో గియ్యటం సులువు అవుతుంది.

ఏదో ఒక సిట్యుయేషన్‌లో పరిచయం పెంచుకొందామని వస్తే తనికి ట్యూషన్ మొదలుపెట్టాడనుకొంది తన్మయి.

వారం దినాలు గడిచింది.

అక్కాబావా జాబ్ కెళ్ళిపోయాక కాలేజి టైం తప్పించి జనరల్‌గా మిగతా టైం అంతా ఇంట్లో ఒక్కటే వుండే తన్మయి తోచక సూరజ్ పోర్షన్ వైపు నడిచింది.

అలికిడి చెయ్యకుండా సూరజ్ వున్న గదిలోనికి తొంగి చూసి అతడేదో దీర్ఘంగా పుస్తకంలో వుండటం చూసి తలుపు చాటు నుండి అతడిని దొంగతనంగా చూస్తూ వుండిపోయింది. అలా చూడటం ఆమెకు బావుండటంతో పావుగంట దాటినా టైం తెలియలేదు. ఎందుకో తల(తిప్పి తనని చూసిన అతడిని చూసి నవ్వి-

'అబ్బ..పుస్తకంలో పడితే (ప్రపంచమే మరచిపోతారులా వుంది..మిమ్మల్ని చూసి నేర్చుకోవాలి..' అది పొగడ్త అని స్ఫురాకుండా జా(గత్తగా అతడిని బుట్టలోవేసిందన్న సంగతి బహుశ ఆ అమ్మాయికి తెలియకపోవచ్చు. ఎందుకంటే పెదవి దాటాలే కాని ఆడవాళ్ళమాటల్లో ఆ అద్భుత శక్తి వుంది. అది మగవాళ్ళను గూర్చయితే మరింత పవర్‌ఫుల్.

'ఏంటి చదువుతున్నారు...ఏదైనా ఎగ్జామా..?'అతడి ఎదురుగా వెళ్ళి కూర్చోని అడిగింది.

'అవును..(గూప్ వన్..'చెప్పాడు.

'మరి ట్యూషన్స్ చెపుతుంటారు..'సాలోచనగా అంది-

'అదా..రిలాక్స్ అవ్వటానికి ఎంచుకున్న సమయాన్ని ఇలా ఉపయోగించుకుంటే సబ్జక్ట్ రికలెక్ట్ చేసుకున్నట్టు అవుతుంది. పాకెట్ మనీ వచ్చినట్టు అవుతుంది. అందుకని కాలక్షేపం.'

పద్దెనిమిదేళ్ళ అమ్మాయికి అతడేదో పెద్ద మాటలు మాట్లాడుతున్నట్టనిపించింది. అక్కడ మరి వుండాలనిపించలేదు. ఏ సినిమా గూర్చో, చిరంజీవి గూర్చో మాట్లాడితే ఆనందంగా పాల్గొనేదే-

'మీరు చదువుకుంటున్నట్టున్నారు..' లేచి వెళ్ళిపోబోతున్న ఆ అమ్మాయిని ఇం(ప్రెస్ చెయ్యలేకపోయానేమో అనే ఫీలింగ్ అతడికి కలిగింది. ఎప్పుడైతే ఆ ఆలోచన పుట్టిందో అక్కడి నుండి మెల్లమెల్లగా (ప్రిపరేషన్‌కి ఫుల్‌స్టాప్ పడి ఆ అమ్మాయిని ఆకట్టుకునే (ప్రయత్నాలు స్టార్టయ్యాయంటే, అది ఏదో సాధించాలని అక్కడికొచ్చి అద్దె ఇల్లు తీసుకొని సాధించాలనుకున్నదానికి శిక్షణ తీసుకుంటున్న అతడిలో పట్టుదల లేకపోవటాన్ని కాదు..మునుపు ఆడపిల్లలతో పరిచయాలు లేకపోవటాన్ని సూచిస్తుంది-

ఆరు నెలల సహవాసంతో వారు వీరయ్యారు.

ఒక సాయం(త్రం...అయిదు గంటల సమయం.

పుస్తకం తెరిస్తే తలకెక్కలేదు. టేపరికార్డర్ ఆన్ చేస్తే చెవికెక్కలేదు. (ప్రాబ్లమ్ సాల్వ్ చెయ్యబోతే సొల్యూషన్ దొరకలేదు. అసహనంగా గదిలో పచార్లు చెయ్యసాగాడు సూరజ్.

అర్థగంట తరువాత దర్జాగా వచ్చింది తన్మయి. ఆమెను చూస్తూనే కసురుకున్నాడు సూరజ్.

'ఏంటి ఆలస్యం..!'

'అయ్యో..కాలేజీలో (ప్రాక్టికల్స్..' అతడి కోపాన్ని చూసి నవ్వింధామె-


'నవ్వుతావేంటి...అయిదు గంటలయితే నేను నీకోసం చూస్తుంటానని తెలుసు కదా..'

ఆమె మళ్ళీ నవ్వింది.

అతడికి ఆవేశమొచ్చి ఏం అనలేక విసురుగా వెళ్ళి కుర్చీలో కూర్చొని కాగితంపై చిందరవందరగా గీకసాగాడు. అతడిని కూల్ చెయ్యటానికన్నట్టు ఆమె అతడి వెనుకగా వెళ్ళి గుండెను అతడికి తాకిస్తూ అతడిపై వంగి నిల్చొని 'సారీ..'మృదువుగా చెప్పింది.

అతడి ఆవేశానికి కారణం మారింది. ఆ అనుభవం బావుండటంతో పెన్ను ఆగింది. కాని, పొజిషన్ మారలేదు. చాలాసేపటి తరువాత ఆమె చేతిని చేతిలోనికి తీసుకొని తనవైపు లాక్కోబోతే-

'ఉండండి..కాలేజీ నుండి వస్తూ ఇటు వచ్చేసాను. అక్క చూస్తుంది. పుస్తకాలు పెట్టేసి తనతో ఏదో ఒకటి చెప్పివస్తాను..'మృదువుగా అతడిని తప్పించుకొంది తన్మయి.



అతడు ఆమె కోసం మళ్ళీ ఎదురుచూస్తూ కూర్చున్నాడు.

అప్పటికే పూర్తిగా తన గ్రిప్‌లో వున్నాడని అర్థమయిన ఆమె అతడిని మరింత తనవేపు త్రిప్పుకుందుకు పథకాల్ని అక్కడగ్గర అన్వేషించసాగింది.

ఈ నేపథ్యంలో గ్రూప్ వన్ పరీక్షలు కావటం, ఫలితాలు తెలియటం, అతడు తప్పటం జరిగిపోయింది. అతడిలో ముందున్న కాంపిటేటివ్ స్పిరిట్ నశించింది. కాంపిటేటివ్ స్పిరిట్ ఏం కర్మ..ఏడాది క్రిందటి వరకూ ఏం చదువుకున్నాడో అది తప్ప క్రొత్తగా ఏదైనా తెలుసుకొందామన్న ధ్యాస కాని, ఒకసారి చదివినా అది గుర్తుండటం కాని లేదు. అతడి తెలివి కేవలం ట్యూషన్స్ చెప్పుకోవటం వరకే పరిమితం కాబోవటంతో పరిస్థితి పసిగట్టి అతడితో తన్మయి చనువుని కొద్దికొద్దిగా వారించసాగింది ఆమె అక్క. ఆమెదేం లేదు..మంచి సంబంధం కోసం తన దగ్గరకు పంపిన తన్మయిని తన చేతకానప్పుడు తన చేతుల్లోంచి దాటిపోకుండా యాదావిధి చెల్లెల్ని తల్లిదండ్రికి అప్పగించటం తన కర్తవ్యంగా భావించి చేతులు దులుపుకోవాలనే కామన్ ఉమన్ దృక్పథం తప్ప.

ఎంత అవసరంగా సూరజ్‌తో చనువుగా మెలిగినా పరిచయం పెరిగిన మీదట తన్మయికి అతడంటే కొంత అభిమానం కలిగిన మాట నిజం. కాని జీవితం అతడికొచ్చే జీతం రాళ్ళపైనే దృష్టి నిలచేట్టు చేసింది. అతడి దగ్గర కంటే మరొకరి దగ్గర మంచి జీవితం ఉంటుందనుకున్నప్పుడు అతడినే పట్టుకు తిరగటంలో అర్థం లేదనిపించింది. ఫలితంగా అతడిని మెల్లమెల్లగా సైడ్‌వేసే ప్రయత్నం మొదలుపెట్టింది.

'ఏంటి..ఈమధ్య రావటమే మానేసావ్..?' తన్మయి ఒంటరిగా వుండటం చూసి ఇంటికెళ్ళి పలకరించాడు సూరజ్.

అతడలా ఇంటికి రావటం ఇష్టం లేదన్న భావాన్ని మొహమాటంగానైనా ముఖం మీద నుండి చెరిపెయ్యకుండా 'ఫైనలియర్ కదా..ఎగ్జామ్స్ చదువుకోవాలి...'చెప్పింది తన్మయి.

'రావటానికి అదేమంత పెద్ద ఇబ్బంది కాదేమో..'


ఆమె మాట్లాడలేదు.

'నీకోసం గ్రూప్ వన్ ఆఫీసరు అవుదామనుకున్న నా జీవిత ధ్యేయాన్ని మిస్సయ్యానే...' అతడింకేదో చెప్పబోతుంటే-

'ఎవరు మిస్సవ్వమన్నారు..?'పెడసరంగా అడిగింది తన్మయి.

దానికి అతడి దగ్గర సమాధానం లేదు. ఆ ప్రశ్న వేరే ఎవరడిగినా అందులో కొంత నిజాయితీ వుండేదేమో కాని, ఆమె నుండి అలాంటి ప్రశ్న ఎదురౌతుందని అతడు ఊహించకపోవటంతో అంత తొందరగా అతడికేం చెప్పి తనని తను సమర్థించుకోవాలో అర్థంకాలేదు.

''ఏదో నాలుగు రోజులు చనువుగా మాట్లాడినంత మాత్రాన అదంతా మీపై చూపుతున్న ఇంట్రెస్ట్ అనెందుకనుకుంటారు మీ మగాళ్ళు? మీరు ఏదేదో ఊహించుకొని ఎస్సేపిస్టులై భవిష్యత్తుకు దూరమైతే అందుకు మేమే బాధ్యులమని చెప్పి మీ బరువంతా జీవితాంతం భరించాలా...?'' అక్క చెప్పిన మాటల్ని




పొల్లు పోకుండా అక్కడ అప్పజెప్పింది తన్మయి.

మొన్నమొన్నటి వరకూ తను సీరియస్ అయితే చొరవగా శరీరాన్నయినా ఎరవేసి వరలోనికి లాక్కోవాలని తన కోసం తపన పడిపోయే అమ్మాయి- ఆ తేడా అతడు జీర్ణించుకోలేకపోయాడు.

కాసేపు నిశ్శబ్దం తరువాత అతడి ఉనికిని అనీజీగా ఫీలవుతున్న ఆ అమ్మాయి 'వెళ్ళండి...అక్కవాళ్ళొచ్చే టైం అయ్యింది...'చెప్పింది.

అప్పుడతడు స్పృహలోనికొచ్చి వెనుతిరగబోతుంటే అప్పుడే గుమ్మంలోనికి అడుగుపెట్టిన తన్మయి బావ అతడిని చూసి భృకుటి ముడివేసాడు. సూరజ్ బయటకొచ్చేసాడు.

సూరజ్‌ని అక్కడ తన ఇంట్లో అలా చూసిన తన్మయి బావ ప్రక్కనున్న భార్యవైపు సంగతేమిటన్నట్టు చూసాడు. అతడి చూపులోని తేడాని గమనించిన సాధ్వీమణి చెల్లెల్ని సైగచేసి అడిగింది.

'ఎవరే ఆ అబ్బాయి..?'

'అప్పుడు ట్యూషన్ కోసమని వెళ్ళేదాన్ని కదా..ఆ పరిచయంతో..'బావవైపు చూసి ఆగింది తన్మయి.

అందులో అంత తప్పుగా అనుకోటానికేం లేదనుకుని మౌనం వహించిన అతడి మౌనాన్ని ఇంకోరకంగా అర్థం చేసుకొన్న తన్మయి ఇంకొంచెం మాట్లాడింది.

'ఒంటరిగా ఉండటం చూసి...'

బావ చురుగ్గా చూడటంతో తడబడి తలదించుకుంది తన్మయి.

అందులో అతడికి అపశ్రుతి గోచరించి తనకి మాటరాకుండా తన్మయిని ఆమె తల్లిదండ్రి దగ్గరికి పంపించెయ్యాలన్న ఆలోచనను భార్యతో సహా ఆలోచించాడు.

రైల్వే స్టేషన్‌లో తన్మయిని వెతుక్కుంటూ వెళ్ళాడు సూరజ్.

అతడు ముందు ఆమె మాటలకు మనసు ముక్కలై తను ఫీలైనట్టుగా ఆ అమ్మాయి ఫీలవ్వలేదని అర్థమై ఇక ఏం చెప్పి ఆమెను తనవైపు త్రిప్పుకోలేనని తెలిసి ప్రేమ అనే మాటను మనసు నుండి తుడిచేద్దామనుకున్నాడు. కాని, ఆమె వెళ్ళిపోతుందని తెలిసి ఆఖరుగా ఒక్కసారి చూడాలనే బలహీనతను జయించలేకపోయాడు.

సూరజ్ మళ్ళీ అక్కడ ఎదురవ్వటంతో ఇరిటేట్ అయ్యాడు తన్మయి బావ.

తన్మయిని పలకరించబోయిన సూరజ్‌ని గమనించి 'మగవాళ్ళం ఇక్కడవుండగా ఆడవాళ్ళతో ఏంటి మాటలు..'చిరాగ్గా సూరజ్‌ని ప్రక్కకు త్రోసాడు.

తన్మయి తల ప్రక్కకు త్రిప్పుకుంది.

ట్రయిన్ బయలుదేరింది.

ప్లాట్‌ఫాం పై ఆ సంఘటన చూసి విషయం కొంత అర్థమై అతడిని పిచ్చివాడిలా చూసిన వాళ్ళు కొందరైతే, పైలా పచ్చీసుగాడిలా చూసినవాళ్ళు కొందరు. అందరి మధ్య అవమానభారంతో తలెత్తుకోలేక అతడు..గడ్డం పెరిగి కళ్ళులోతుకు పోయి బికారిలా-

అతడి ఉనికిపై అతడికి అసహ్యంవేసింది.

ఒక ఆడపిల్ల తెలివిముందు చిత్తుగా ఓడిపోయాడు..ఇంత చదువుకుని ఏం లాభం..?

ప్లాట్‌ఫాం విడిచి రైలు పట్టాలపై నడవసాగాడు సూరజ్.

ఆలోచిస్తుంటే గతం జ్ఞాపకం వచ్చి ఆ అమ్మాయి తననెలా ఎక్స్‌ప్లాయిట్ చేసింది...ఎందుకు విడిచి వెళ్ళిపోయింది...అతడికి వాస్తవం అర్థమవ్వసాగింది. అంతకంతకు అతడి ముఖం క్రోధంతో ఎరుపెక్కుతుంటే మనసు అవమానభారంతో అచేతనమౌతుంది.

జరిగిన అవమానానికి మూలం తెలిసి మనసులో కసి పేరుకోకపోగా వివేకం సన్నగిల్లుతుండటం అతడిలోని వీక్ పర్సనాలిటీని సూచిస్తుంది.

ఎదురుగా రైలు వస్తుంది.

మృత్యువుకి ఎదురెళ్తున్నాడు సూరజ్..

రైలు అంతకంతకు దగ్గరౌతుంది.

కళ్ళు మూసుకొని నడుస్తున్నాడు సూరజ్.

ఎవరో పట్టిలాగటంతో ప్రక్కకు తూలిపడ్డాడు సూరజ్.

రైలు పట్టాల మీదుగా వెళ్ళిపోయింది.

ముందునుండి అతడిని గమనిస్తున్న వీణ పట్టాల ప్రక్కన పడిన అతడిని పట్టిలేపింది.

సూరజ్ కళ్ళు తెరుచుకున్నాయి. అనుభవం నేర్పిన పాఠంతో జీవితంలో వాస్తవాన్ని చూడ ప్రయత్నిస్తూ- అర్థం చేసుకున్నాడు.

అతడికిప్పుడు తన్మయిపై ఏ భావం లేదు. కోపం అసలే లేదు.

★

## గ్లామర్ డాల్



**బాలీవుడ్ నుంచి దిగుమతి అవుతున్న మరో భామ సిమ్రాన్ 'అబ్బాయిగారి పెళ్లి' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతోంది. తెలుగు తెరమీద నంబర్ వన్ గ్లామర్ డాల్‌గా ఎదిగి తీరతాననే దృఢ సంకల్పంతో శృంగార రసం మేళవించిన సమ్మోహన పాత్రలు చేయడానికి ఆసక్తి చూపుతోంది. అభ్యంతరాల్నీ, నిండు వస్త్రాల్నీ వదిలేయడానికి సిద్ధంగా వున్నానంటోంది. అరదుస్తుల్లో అందంగా నటించి అదరగొట్టేయాలనుకుంటున్న ఈ అందాల భామ ఆశలు ఎంత వరకూ నెరవేరతాయో 'అబ్బాయిగారి పెళ్లి' రిలీజ్ అయితేగాని తెలియదు మరి!**

-మానస